# గ్రూప్-4 (1998)

## జనరల్ స్టడీస్

1. యానకంలోని ధ్వని తరంగం 330 మీ/సె. వేగంతో ప్రయాణిస్తోంది. ఆ ధ్వని పౌనఃపున్యం 330Hz అయితే, యానకంలో ఆ ధ్వని తరంగదైర్ఘ్యం?

1) 1000 సెం.మీ. 2) 100 సెం.మీ. 3) 10 సెం.మీ. 4) 1 సెం.మీ.

2. సీజీఎస్ పద్ధతిలో ఓ అయస్కాంత ధృవతీవ్రత m, అయస్కాంత పొడవు L ఆయితే ఆ అయస్కాంతపు అయస్కాంత భ్రామకం (మొమెంటమ్)

1) mL 2) m/L 3) 2mL 4) m/2L

3. ఓ బల్బులో 150 కులూంబుల విద్యుదావేశం 5 నిమిషాల్లో ప్రవహిస్తే, ఆ బల్బు ద్వారా ప్రవహించే విద్యుత్ప్రవాహ విలువ (ఆంపియర్లలో)?

1) 0.5 2) 3.0 3) 4.5 4) 6.0

4. శూన్యంలో మధ్యదూరం (**d**) ఉండేలా రెండు ఏకరీతి సమాన విద్యుదావేశాలు ఉంచితే అవి పరస్పరం **F** బలంతో వికర్షించుకున్నాయి. అవే విద్యుదావేశాలను అంతే దూరంలో సాపేక్ష ప్రవేశ్యశీలత 5 గా ఉన్న యానకంలో ఉంచినప్పుడు, వాటి మధ్య ఉన్న పరస్పర వికర్షణ బలం?

1) F 2) 5F 3) F/5 4) 2F/5

5. ఉపేక్షించదగ్గ అంతర్నిరోధం కలిగి, విద్యుచ్ఛాలన బలం 1.5 v ఉన్న ఓ ఘటాన్ని (సెల్‌ను) 1500 ఓమ్ నిరోధకంతో శ్రేణిలో కలిపితే, ఆ వలయంలో ప్రవహించే విద్యుత్ప్రవాహ విలువ?

1) 1A 2) 1 mA 3) 10mA 4) 100mA

6. 100W సామర్థ్యం ఉన్న ఓ బల్బు 10 గంటలు వెలిగితే, ఆ బల్బు గ్రహించిన శక్తి 1kwh =

1) 10 యూనిట్లు 2) 1 యూనిట్ 3) 0.1 యూనిట్ 4) 2 యూనిట్లు

7. $\alpha$ కణం, ప్రోటాన్ ద్రవ్యరాశుల మధ్య నిష్పత్తి?

1) 2 2) 1/2 3) 1/4 4) 4

w

8. కేంద్రంలో ఒకే సంఖ్య ఉన్న ప్రోటానులు కలిగి ఉండి, వివిధ న్యూట్రానులు ఉన్న మూలకాలనేమంటారు?

1) ఐసోటోనులు 2) ఐసోబారులు 3) ఐసోటోపులు 4) ఐసోమెర్‌లు

9. ప్రేరేపిత ఎలక్ట్రోమోటివ్ ఫోర్స్ దిశను దేని ద్వారా కనుగొంటారు?

1) జౌల్స్ న్యాయం 2) ఏంపియర్స్ న్యాయం 3) లెంజ్ సూత్రం 4) ఓ వ్ స్ న్యాయం

10. సూర్యుని నుంచి శక్తి వికిరణానికి కారణం

1) కేంద్ర విచ్ఛిత్తి 2) థెర్మయానిక్ ఉత్సర్గం 3) కేంద్రక సమ్మేళనం 4) నాశం

11. ఏ అపరిశుద్ధ పదార్థాన్ని జెర్మేనియంకు కలిపితే n-కేంద్రక సెమికండక్టర్ తయారు చేయవచ్చు?

1) ఇండియం 2) గాలియం 3) లిథియం 4) పాస్ఫరస్

12. కింది వాటిలో దూరదర్శన్ కెమెరా?

1) ఐకనోస్కోపు 2) కెనిమోస్కోపు 3) పెరిస్కోపు 4) అసిలోస్కోపు

13. ఆర్బిటాల్ క్వాంటం సంఖ్య (1) విలువ 0, 1లుగా ఉండే మూలకం, మూలకాల ఆవర్తనపట్టికలో ఏ పీరియడ్‌కు చెందినది?

1) మొదటి పీరియడ్ 2) రెండో పీరియడ్ 3) మూడో పీరియడ్ 4) నాల్గో పీరియడ్

14. ఒక మూలకం పరమాణు సంఖ్య 6, పరమాణు ద్రవ్యరాశి 13, అయితే ఆ మూలకంలోని ఎలక్ట్రానుల సంఖ్య?

1) 6 2) 7 3) 13 4) 19

15. కింది వాటిలో ద్విబంధాన్ని కలిగి ఉండేంది?

1) $H_2$ 2) $O_2$ 3) $N_2$ 4) $F_2$

SAKSHI

w

w

16. కింది వాటిలో అతి బలహీనమైన బంధం?

1) సంయోజనీయ (కోవాలెంట్) బంధం 2) అయానిక బంధం

3) సమన్వయ సంయోజనీయ (కో ఆర్డినేట్ కోవాలెంట్) బంధం 4) హైడ్రోజన్ బంధం

17. ఎరుపు, తెలుపు భాస్వరాలు?

1) సమదైశిక రూపాలు 2) అసమదైశిక రూపాలు

3) రూపాంతర రూపాలు 4) సమ అణు రూపాలు

18. ఓ ఉష్ణోగ్రత వద్ద ఉండాల్సిన దానికన్న తక్కువ ద్రావితం కలిగి ఉన్న ద్రావణాన్ని ఏమంటారు?

1) సంతృప్త ద్రావణం 2) అతి సంతృప్త ద్రావణం

3) అసంతృప్త ద్రావణం 4) పైవేవీ కాదు

19. కింది వాటిలో బలహీనమైన క్షారం?

1) NaOH 2) KOH 3) $Al(OH)_3$ 4) ఏది కాదు

20. కింది మిశ్రద్రవ్య జతల్లో సజాతీయ (హోమొలాగస్) శ్రేణికి చెందిన జత?

1) $CH_4, C_2H_2$ 2) $C_3H_8, C_4H_{10}$ 3) $C_2H_4, C_2H_6$ 4) $CH_4, C_2H_4$

21. కింది వాటిలో దేనితో సుక్రోజ్ నిర్మితమౌతుంది?

1) గ్లూకోజ్, ఫ్రక్టోజ్ 2) గ్లూకోజ్, గలక్టోజ్ 3) గ్లూకోజ్, గ్లూకోజ్ 4) గ్లూకోజ్, మాల్టోజ్

22. చాకలి సోడా రసాయన నామం?

1) సోడియం నైట్రేట్ 2) సోడియం పాస్ఫేట్

3) సోడియం బైకార్బొనేట్ 4) సోడియం కార్బొనేట్

23. ప్రస్తుత భారతదేశ తలసరి ఆదాయం ఎంత? (డాలర్లలో)

1) 30 2) 340 3) 750 4) 1440

24. ఇటీవలి కాలంలో తరచూ వార్తల్లో కన్పించిన స్మార్ట్‌బాంబ్ ఏ వ్యాధికి చికిత్స?

1) లస్సీమయా 2) ఆస్ట్రోపోరోసిస్ 3) కేన్సర్ 4) హైపటైటిస్

w

25. రిజర్వుబ్యాంక్ ప్రస్తుత గవర్నర్ ?

1) బిమల్‌జలాన్ 2) వేణుగోపాలరెడ్డి 3) రమేష్ చంద్ర 4) చిదంబరం

26. ప్రపంచ పర్యావరణం ఏరోజున జరుపుకుంటున్నారు?

1) జూన్–5 2) జూలై–11 3) సెప్టెంబర్–24 4) అక్టోబర్–2

27. సార్క్ ప్రధాన కార్యాలయం ఉన్న ప్రదేశం?

1) ఢాకా 2) ఖాట్మండ్ 3) న్యూఢిల్లీ 4) ఇస్లామాబాద్

28. ఏప్రిల్–1, 1998 నుంచి ఏ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారు?

1) హర్యానా 2) ఆంధ్రప్రదేశ్

3) పంజాబ్ 4) ఉత్తరప్రదేశ్

29. ఆస్కార్ అవార్డులు ఏ రంగానికి ఇస్తారు?

1) క్రీడలు 2) వినోదం 3) చలనచిత్రం 4) సంగీతం

30. వర్‌షిప్పింగ్ ఫాల్స్ గాడ్స్‌ను రచించిన వివాదాస్పద రచయిత?

1) అరుణ్‌శౌరి 2) మన్‌మోహన్ సింగ్

3) ఎస్. గోపాల్ 4) పి.వి. నరసింహారావు

31. డా.ఆర్.చిదంబరం దేనికి అధ్యక్షుడు?

1) అణుశక్తి నిర్ణాయక బోర్డు 2) BARC

3) అణుశక్తి ఆయోగం 4) ISRO

32. పీత క్రాంతి దేనికి సంబంధించింది?

1) వరి ఉత్పత్తి 2) గోధుమ ఉత్పత్తి

3) నూనె గింజల ఉత్పత్తి 4) పసుపు ఉత్పత్తి

33. ఎన్ రాన్ ఒప్పందం దేనికి సంబంధించింది?

1) విద్యుత్ కొనుగోలు 2) ఉగ్రవాదాన్ని అంతం చేయడం

3) రోడ్ల అభివృద్ధి 4) సాఫ్ట్‌వేర్ అభివృద్ధి

w

34. ఘోరి ప్రక్షేపణాస్త్రం పరీక్ష చేసిన దేశం?
1) అమెరికా 2) పాకిస్తాన్ 3) చైనా 4) ఇండియా

35. మొక్కల్లో సూర్యరశ్మి, నీరు, బొగ్గుపులుసు వాయువుల ఆక్సీకరణ, క్షయకరణల వల్ల ఏర్పడే మొదటి పదార్థం?
1) మాంసకృత్తులు (ప్రోటీన్) 2) ఫాస్ఫో గ్లిసరిక్ ఆమ్లం
3) కొవ్వు పదార్థం 4) పిండిపదార్థం (కార్బోహైడ్రేట్)

36. వ్యవసాయదారులు మధ్య పొలంలో వరిపంట, జనుము పండిస్తారు. దీని ద్వారా నేల సారవంతం అయ్యేందుకు తోడ్పడే పదార్థం?
1) కాల్షియం లవణాలు 2) నైట్రోజన్ పదార్థాలు
3) పొటాషియం లవణాలు 4) భాస్వరం పదార్థాలు

37. అనువంశికత అనుసంధాన ప్రయోగాల్లో కేంద్రకం అతిముఖ్యమైన కణాంగమని ఏ ఆల్గా మొక్క ద్వారా నిరూపితమైంది?
1) అనాబినా 2) ఎసిటాబులేరియా 3) అనాసిస్టిస్ 4) ఆక్రోచీటియం

38. ఉత్పరివర్తనం అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
1) మెండల్ 2) ముల్లర్ 3) డీవ్రిస్ 4) రాబర్ట్‌బ్రౌన్

39. ఆపిల్‌లో లభ్యమయ్యే ఆహారపదార్థం?
1) థాలమస్ 2) కార్పెల్ 3) ఎండోకార్ప్ 4) మెసోకార్ప్

40. కిరణజన్య సంయోగక్రియలో కాంతి చర్యను హాల్ ఏ సంవత్సరంలో కనుగొన్నారు?
1) 1947 2) 1937 3) 1927 4) 1957

41. స్టార్చ్ నీలిరంగుగా దేనితో మార్పు చెందుతుంది?
1) అయోడిన్ రిజెనెంట్ 2) కాపర్ రిజెనెంట్
3) రాగి రిజెనెంట్ 4) బ్రోమిన్ రిజెనెంట్

SAKSHI

w

42. **ఉమ్మెత్తలో ఏ రకమైన ఫలం ఉంటుంది?**

1) సెరాస్టిసైడల్ 2) సెప్టిఫ్రాజల్ 3) ఫాల్లిసైల్ 4) లాక్యులాసైడల్

43. **పత్రహరితంలోని గ్రానాను కలిపే యంత్రాంగాన్ని ఏమని వ్యవహరిస్తారు?**

1) ఇంటర్నెట్ 2) ఫైబ్రోస్ 3) ఇంటర్‌మెష్ 4) ఫైట్‌నెట్

44. **జెమ్మాకప్స్ ఎందులో ఉంటాయి?**

1) క్లామిడోమోనస్ 2) మర్చంటాయా
3) ఈస్టు కణాలు 4) ఏస్పిరెల్లస్

45. **$F_2$ రకం మొక్కల్లో ఉండే జీన్సు కణాలు ఏ తరగతికి చెందినవి?**

1) హైబ్రిడ్ 2) అధికత్వం 3) అధమత్వం 4) హోమోజైగస్

46. **నిర్జీవ పదార్థాల నుంచి ఆహార పదార్థాలను ఉత్పన్నం చేసే జీవులు?**

1) ఆటోట్రాప్స్ 2) కెమోట్రాప్స్ 3) హెటెరోట్రాప్స్ 4) ఫోటోట్రాప్స్

47. **తేలులో శ్వాసాంగాలు?**

1) బుక్ గిల్స్ 2) బుక్ లంగ్స్ 3) ట్రాకియా 4) ఊపిరితిత్తులు

48. **కణాంతర్గత శ్వాసక్రియ జరిగే స్థలం?**

1) గాల్జీ ఉపకరణం 2) రైబోసోములు 3) మైటోకాండ్రియా 4) కేంద్రకం

49. **ఇన్సులిన్ న్యూనత వల్ల కలిగే వ్యాధి?**

1) డయాబెటిస్ ఇన్సిపిడస్ 2) డయాబెటిస్ మిల్లిటస్
3) పెల్లగ్రా 4) బెరిబెరి

SAKSHI

50. మానవుల్లో సామాన్య గర్భావధి?

1) 290 దినాలు 2) 280 దినాలు 3) 270 దినాలు 4) 260 దినాలు

51. రక్త ఘనీభవనాన్ని పెంపొందించే విటమిన్?

1) ఎ 2) $ఎ_{12}$ 3) కె 4) సి

52. టైయాప్సిన్ వల్ల విచ్ఛిన్నమయ్యే పదార్థం?

1) పిండి పదార్థం 2) మాంసకృత్తులు 3) కొవ్వు పదార్థాలు 4) చక్కెర పదార్థాలు

53. కణంలో గ్లైకాలసిస్ జరిగేది?

1) కేంద్రకంలో 2) జీవపదార్థంలో 3) మైటోకాండ్రియాలో 4) రైబోజోముల్లో

54. క్రస్టేషియన్లలో శ్వాసక్రియ వేటి ద్వారా జరుగుతుంది?

1) పుస్తకాకార ఊపిరితిత్తులు 2) గిల్స్

3) వ్రాబియం 4) త్వచం

55. కొవ్వులో కరిగే విటమిన్ ?

1) సి 2) బి 3) డి 4) కె

56. గాలిని కలిగి ఉన్న గదులు ఏ జీవి శరీరంలో ఉంటాయి?

1) కప్ప 2) చేప 3) గబ్బిలం 4) పక్షి

57. అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడ ఉంది?

1) దిహేగ్ 2) జెనీవా 3) రోమ్ 4) న్యూయార్క్

58. ఇండియా లౌకిక దేశం ఎందుకంటే?

1) దేవాలయాలన్నీ ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి కాబట్టి

2) ప్రభుత్వం దేవాలయాల ఆర్థిక బాధ్యతలు చూస్తుంది

3) మతంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదు కాబట్టి 4) మతమార్పిడులు అనుమతి లేదు కాబట్టి

59. ఏ సవరణ ద్వారా ప్రాథమిక బాధ్యతలు రాజ్యాంగంలోకి వచ్చి చేరాయి?

1) 24వ సవరణ
2) 74వ సవరణ
3) 42వ సవరణ
4) 61వ సవరణ

60. భారత ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేది?

1) రాజ్యసభ సభ్యులు
2) పార్లమెంట్ రెండు సభల సభ్యులు
3) పార్లమెంట్ రెండు సభల్లో ఎన్నికల ద్వారా ఎన్నికైన సభ్యులు
4) పార్లమెంట్ రెండు సభల్లో ఉన్న శాసనదళ సభ్యులు

61. బల్వంత్ రాయ్ మెహతా కమిటీ చేసిన సిఫారసు?

1) బ్లాకు వ్యవస్థని సృష్టించడం
2) గ్రామ పంచాయితీలను సృష్టించడం
3) జిల్లా స్థాయిలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
4) జిల్లా కలెక్టర్లకు మరిన్ని అధికారాలు

62. ఆర్థిక బిల్లును ఎవరి అనుమతి లేనిదే రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడానికి వీలు లేదు?

1) ముఖ్యమంత్రి
2) ఆర్థికమంత్రి
3) గవర్నర్
4) రాజస్వ (రెవెన్యూ) మంత్రి

63. భారత రాజ్యాంగ ప్రారూపణ సమితి అధ్యక్షులు?

1) రాజేంద్రప్రసాద్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) సి. రాజగోపాలాచారి
4) బి.ఆర్.అంబేద్కర్

64. భారత రాష్ట్రపతి ఆర్థిక ఆపత్తు దేని కింద విధించవచ్చు?

1) ఆర్టికల్ 352
2) ఆర్టికల్ 353
3) ఆర్టికల్ 360
4) ఆర్టికల్ 356

65. భారత ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారిని ఎవరు నియమిస్తారు?

1) ప్రధానమంత్రి
2) భారతదేశ రాష్ట్రపతి
3) ఉపరాష్ట్రపతి
4) రాజ్యసభ

66. భారతదేశంలోని యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యుల్ని నియమించేది?

1) ప్రధానమంత్రి
2) భారతదేశ రాష్ట్రపతి
3) భారతదేశపు ముఖ్య న్యాయమూర్తి
4) ఉపరాష్ట్రపతి

SAKSHI

w

67. ప్రపంచబ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) వాషింగ్టన్ 2) న్యూయార్క్ 3) పారిస్ 4) రోమ్

68. కింది వాటిలో భారతదేశ పొదుపు ఖాతాలో ఎక్కువ వాటా ఉన్న రంగం?

1) ప్రైవేట్ – కార్పొరేట్ రంగం 2) గృహరంగం
3) పబ్లిక్ రంగం 4) సహకార రంగం

69. జాతీయ ఆదాయ ఖాతాలను ఏ సంస్థ తయారు చేస్తుంది?

1) ఎన్.ఎస్.ఎస్.ఓ. 2) రిజర్వు బ్యాంకు
3) సి.ఎస్.ఒ. 4) ప్రణాళికా సంఘం

70. ద్రవ్యోల్బణం దేని వల్ల ఏర్పడుతుంది?

1) ఉత్పత్తి ఎక్కువవడంతో కరెన్సీ నోట్లను ఎక్కువగా ముద్రించడం వల్ల
2) ఉత్పత్తి పెరగకుండానే కరెన్సీ నోట్లను ఎక్కువగా ముద్రించడం వల్ల
3) ధరలు పడిపోవడంవల్ల 4) నిరుద్యోగ పెరుగుదల వల్ల

71. కేపిటల్ అవుట్ పుట్ నిష్పత్తి అంటే?

1) ఆర్థిక రంగంలో మూలధనం పెరుగుదల 2) ఆర్థికరంగంలో ఉత్పత్తి పెరుగుదల
3) ఆర్థికరంగంలో మూలధనం తగ్గుదల
4) ఆర్థిక రంగంలో ఉత్పత్తి విలువకు, మూలధన విలువకు ఉన్న నిష్పత్తి

72. భారతదేశంలో ఏ రాష్ట్రం అత్యధిక తలసరి ఆదాయాన్ని కలిగి ఉంది?

1) మహారాష్ట్ర 2) హర్యానా 3) పంజాబ్ 4) కేరళ

73. భూదాన్ ఉద్యమం మొదలు పెట్టింది ఎవరు?

1) మహాత్మాగాంధీ 2) వినోబాభావే
3) జయప్రకాష్ నారాయణ్ 4) సర్దార్ పటేల్

74. ఒక దేశం కరెన్సీ విలువను తగ్గించడం వల్ల దేశంలోని వస్తువుల ధరలు?

1) పడిపోతాయి 2) పెరుగుతాయి
3) ఏమార్పు ఉండదు 4) పైవేవీ కావు

w

75. విశ్వవ్యాపార సంస్థ WTO ఆవిర్భవించిన రోజు?
1) 1-1-1993 2) 1-1-1995 3) 15-8-1995 4) 15-4-1994

76. ప్రపంచ భూవిస్తీర్ణంలో భారతదేశ విస్తీర్ణతా శాతం?
1) 5.2 శాతం 2) 2.4 శాతం 3) 1.4 శాతం 4) 1 శాతం

77. కింది వాటిలో భారతదేశ జనాభా వృద్ధి చరిత్రలో ఒక గొప్ప విభాజక సంవత్సరంగా పరిగణించిన సంవత్సరం?
1) 1911 2) 1921 3) 1931 4) 1951

78. మహా ఆర్థిక మాంద్యం ఏర్పడ్డ సంవత్సరం?
1) 1910 2) 1920 3) 1930 4) 1945

79. బెంగాల్ విభజన జరిగిన సంవత్సరం?
1) 1974 2) 1929 3) 1930 4) 1905

80. పండిత నెహ్రూ మరణం తర్వాత భారతేదశ ప్రధానమంత్రి?
1) లాల్‌బహదూర్ శాస్త్రి 2) వల్లభాయ్ పటేల్
3) గోవింద వల్లభ్ పంత్ 4) గుల్‌జారిలాల్ నంద

81. ఏడో గుటనిరపేక్ష శిఖర సమ్మేళనం జరిగిన నగరం?
1) న్యూఢిల్లీ 2) కొలంబో 3) బాండుంగ్ 4) కైరో

82. బ్రిటన్ నుంచి దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యం పొందిన సంవత్సరం?
1) 1931 2) 1930 3) 1926 4) 1925

83. మార్క్స్, ఎంగెల్స్ తరువాత ఎవరిని అంతటి గొప్ప సాంఘిక ఉద్యమ తత్వవేత్తగా భావిస్తారు?
1) లెనిన్ 2) రూసో 3) స్టాలిన్ 4) నికోలస్

84. రష్యా విప్లవం ఎవరి హయాంలో జరిగింది?
1) నికోలస్-1 2) నికోలస్-2 3) స్టాంగ్ 4) మార్క్స్

SAKSHI

w

85. మెయిన్ కాంఫ్ రచయిత?

1) ముస్సోలిని 2) నెపోలియన్ 3) హిట్లర్ 4) లెనిన్

86. గారిబాల్డీ బాధ్యత (నాయకత్వం) వహించింది?

1) రెడ్‌షర్ట్స్ 2) యంగ్ ఇటలీ 3) బ్లాక్‌షర్ట్స్ 4) బ్లూ షర్ట్స్

87. జూన్ 1948లో భారతదేశం స్వాతంత్ర్యం పొందుతుంది అని ప్రకటించిన బ్రిటన్ ప్రధానమంత్రి ?

1) ఫ్రెడ్రిక్ లారెన్స్ 2) స్టాఫర్డ్ క్రిప్స్

3) క్లెమెంట్ అట్లీ 4) మౌంట్ బాటెన్

88. తాష్కెంట్ ఒప్పందం సమయంలో యూఎస్ఎస్ఆర్ ప్రధానమంత్రి ఎవరు?

1) గోర్బచెవ్ 2) క్రుచ్చేవ్ 3) కొసగిన్ 4) స్టాలిన్

89. ''మనిషి స్వతంత్రంగా జన్మించినా ప్రతిచోట శృంఖలా బంధితుడై ఉంటున్నాడు'' అని అన్నది?

1) రూసో 2) మార్క్స్ 3) యెంగెల్స్ 4) లెనిన్

90. ఏటికొప్పాక దేనికి ప్రసిద్ధి?

1) లక్కబొమ్మలు 2) గంధపు చెక్క బొమ్మలు

3) తివాసీలు 4) చేతి పరిశ్రమలు

91. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో వరి పంట విస్తారంగా పండుతుంది?

1) తూర్పు గోదావరి 2) పశ్చిమ గోదావరి

3) కృష్ణా 4) నెల్లూరు

92. బ్రాడ్ గేజ్ లైను వెడల్పు ?

1) 1.57 మీ. 2) 1.67 మీ. 3) 1.70 మీ. 4) 1.75 మీ.

93. కింది వాటిలో బంగ్లాదేశ్‌కు సరిహద్దు కాని రాష్ట్రం?

1) మణిపూర్ 2) మిజోరాం

3) మేఘాలయ 4) త్రిపుర

SAKSHI

w

94. నావషేవ రేవు పట్టణం ఎక్కడ ఉంది?

1) పశ్చిమ బెంగాల్
2) ఒరిస్సా
3) గుజరాత్
4) మహారాష్ట్ర

95. ఉదయకాల నక్షత్రం అని లోక ప్రసిద్ధి చెందిన గ్రహం?

1) శని
2) బృహస్పతి
3) బుధుడు
4) శుక్రుడు

96. భారతదేశంలో కాఫీ ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్
2) కేరళ
3) కర్నాటక
4) తమిళనాడు

97. కింది వాటిలో అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రం?

1) కేరళ
2) కర్నాటక
3) ఒరిస్సా
4) ఆంధ్రప్రదేశ్

98. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ అటవీ వైశాల్యం కలిగి ఉన్న జిల్లా?

1) ఆదిలాబాద్
2) మెదక్
3) తూర్పు గోదావరి
4) విశాఖపట్నం

99. నరోరాలో ఉన్న 4వ అణుశక్తి కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?

1) మధ్యప్రదేశ్
2) ఉత్తరప్రదేశ్
3) రాజస్థాన్
4) బీహార్

100. తెలుగు గంగ పథకం ద్వారా ఏకీకృతం అవుతున్న నదీ వ్యవస్థలు?

1) గోదావరి, కృష్ణ
2) కృష్ణ, తుంగభద్ర
3) కృష్ణా, పెన్నా
4) పెన్నా, కావేరీ

SAKSHI